

కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- కొత్తగూడెం పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమక్షంలో 19,12 వార్డు మున్సిపల్ కౌన్సిలర్లు విజయలక్ష్మి, బండి నరసింహారావుతో పాటు మరో వంద కుటుంబాలు ఆదివారం కునంనేని సమక్షంలో సీపీఐలో చేరారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 10, జూన్ 2024




# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**



2 లో..

కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )- ఆదివారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ నిర్వహించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు.



# సిపిఐలో చేరిన మున్సిపల్ కౌన్సిలర్లు

- ప్రజా సమస్యల పరిష్కారంకొసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధం.
- నియోజకవర్గంలో సిపిఐని తిరుగులేని శక్తిగా నిలుపుతా.
- పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ప్రజలకోసం పనిచేయండి.
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు

2 లో..

# గ్రూప్-1 పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



2 లో..



2 లో..

# 45 రోజుల్లో ఒకే కుటుంబంలోని ముగ్గురి మృతి

- విషాదంలో బస్తివాసులు
- కటకం రాజేష్ కు తలకొరివి పెట్టిన కూతురు

# సిపిఐలో చేరిన మున్సిపల్ కౌన్సిలర్లు



వీరికి కొత్తగూడెం శాసనసభ్యులు %ఖు%కూనంనేని ఎర్రకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు సిపిఐ పార్టీ అండదండగా ఉండి వారి సమస్యలను తీర్చడంలో ముందుంటుందని, సిపిఐ అనునిత్యం ప్రజల పక్షాన నిలబడుతుందని హామీచ్చారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ మొదటి నుండి కార్మిక, కర్షక వర్గాల సమస్యలు తీర్చడంలో ముందుంటుందని ఆయన అన్నారు. పదవులకోసం కాకుండా ప్రజలకోసం పనిచేసి ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. నియోజకవర్గంలో సీపీఐని తిరుగులేని శక్తిగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం శాసనసభ్యులు కూనమనేని మున్సిపల్ కౌన్సిలర్లు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, దుర్గారాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వంగా వెంకట్, మునిగడప వెంకటేశ్వర్లు, గెడ్డాడు నగేష్, భూక్య శ్రీనివాస్, ఫేహీం, వార్డు కౌన్సిలర్లు యూసుఫ్, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, విజయ్, దుర్గ, నాయకులు లగడపాటి రమేష్, రమణమూర్తి, కిష్టఫర్, గోపికృష్ణ, ప్రభాకర్, ఎరకాల రామారావు, నేరేళ్ళ రమేష్, గుత్తుల శ్రీనివాస్, ముదేత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు



**– ఎమ్మెల్యే కోరం, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–ఇటీవల జరిగిన పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు లు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కోరం కనకయ్య మాట్లాడుతూ ఇల్లందు నియోజక వర్గ ప్రజలు పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేసిన బలరాం నాయక్ కు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీ చేసిన తీన్మార్ మల్లన్న కు అత్యధిక శాతం ఓట్లు వేసి గెలిపించారని అన్నారు. ప్రజలు కోరుకున్న విధంగా కాంగ్రెస్ పార్టీ పరిపాలన కొనసాగిస్తుందని, ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలన్నింటిని నెరవేస్తుందని కనకయ్య అన్నారు. అదేవిధంగా రానున్న మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ, ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో ఇదే స్ఫూర్తితో కార్యకర్తలు, నాయకులు పనిచేసి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై అభిమానం, నమ్మకంతో బలరాం నాయక్ ను, అదేవిధంగా తీన్మార్ మల్లన్న ను గెలిపించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ ప్రవేశపెట్టిన పథకాలన్నింటినీ నెరవేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు దొడ్డ డానియల్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోరి, పార్టీ నాయకులు ధనాకుల రామారావు, మడుగు సాంబమూర్తి, ఈసం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నగెలుపుపై కాంగ్రెస్ ,ఐఎన్టీయూసీ నాయకుల సంబరాలు





కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )– గత మే నెలలోజరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలు సిపిఐ,సిపిఎం, టీజేఎస్ బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా, నల్గొండ,వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకోవడం తెలిసిందే .తీన్మార్ మల్లన్న గెలుపులో ముఖ్యపాత్ర వహించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమం త్రి మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రచారానికి పెద్ద పీట వేయటం జరిగిందన్నారు . ఈ సందర్భంగా రామవరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ ఐఎన్టియుసి , కాంగ్రెస్ నాయకులతో స్వీట్స్ పంచుకొని, బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కి ఓటు వేసి గెలిపించిన పట్టభద్రుల%శీ%దరికీ పేరు పేరునా ధన్యవాదాలు , కృతజ్ఞతలు తెలిపారు . అలాగే ఓటు వేయడానికి సహకరించిన కాంగ్రెస్ , మిత్రపక్షాల నాయకులకు ఐఎన్టియుసి నాయకులకు కృత్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు,జానీ మియా, , హుస్సేన్, సత్యరాజ్, హరి సింగ్, సారంగపాణి, గౌర్రె బాబురావు, రెడ్డి శ్రీనివాస్, వాలి, జావిద్, మధు,గణేష్, అయ్యూబ్, రాజు, నజీర్, కుమార్, శ్రీనివాస్, నారాయణ,దొమ్మేటి నాగేశ్వరావు, రాహుల్ రెడ్డి , రాజ్ కుమార్ , రేవంత్, పవన్ ఐ ఎన్ టి యుసి చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ ఎస్కే గౌస్, మల్లారపు కొమరయ్య,పోశంశ్రీనివాస్ పిట్ , బ్రాంచ్ సెక్రటరీలుమిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .

# 45 రోజుల్లో ఒకే కుటుంబంలోని ముగ్గురి మృతి

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– గత 45 రోజుల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు వివిధ కారణాలతో మృతిచెందగా ఆ కుటుంబంలో పాటు బస్తీ వాసుల్లో విషాద ఛాయలు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళితే స్థానిక కొత్త బస్టాండ్ ఏరియా మూడో వార్డుకు చెందిన కటకం కళావతి అనారోగ్యంతో తొలుత మృతిచెందగా, దిన దిశ కార్యక్రమాల అనంతరం ఆమె భర్త కటకం లక్ష్మీనారాయణ ఒంటరితనాన్ని భరించలేక మనస్థాపానికి గురై మృతి చెందినట్లు తెలిసింది. అనంతరం వారి కుమారుడైన కటకం రాజేష్ తన తల్లిదండ్రులు చనిపోయారన్న బాధతో అనారోగ్యం పాలై శనివారం తుది శ్వాస విడిచినట్లు బంధువుల ద్వారా తెలిసింది. అయితే రాజేష్ తలకోరివి పెట్టడానికి ఎవరు మిలగక పోవడంతో ఆయన కూతురే చివరికి పెట్టాల్సి వచ్చిందని బంధువులు తెలిపారు. గత 45 రోజుల నుండి ఈ కుటుంబంలో జరుగుతున్న వరుస మరణాల పట్ల స్థానిక ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష

జిల్లాలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించామని ఆమె తెలిపారు.జిల్లాలోమొత్తం 8875 మందికి గాను 21 పరీక్ష కేంద్రాల్లో 6649 మంది పరీక్షకు హాజరైనారు. 2222 మంది అభ్యర్థులు గైహాజరైనరని హాజరు శాతం 74.95% గా నమోదు అయినదని కలెక్టర్ తెలిపారు.

**– ప్రజావాణికి అధికారులందరూ హాజరుకావాలి**

సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, సమస్యలపై ఫిర్యాదులు అందచేయు ప్రజలు ఉదయం 9.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా దరఖాస్తులు
అందచేయాలని కలెక్టర్ సూచించారు.

# గ్రూప్-1 పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )–ఆదివారం 10 గంటల నుండి ప్రారంభమైన గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్ష నేపథ్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అబ్దుల్ కలాం కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు.అక్కడ విధులలో నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.కొత్తగూడెం,పాల్వంచలోని 21 పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా ఈ పరీక్ష కొనసాగుతుందని తెలిపారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ను అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.



# ఎమ్మెల్యే, జిఎం ల జోక్యంతో సద్దుమణిగిన బొగ్గు రవాణా సమస్య





ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–కోయగూడెం ఓపెన్ కాస్ట్ 2 నుండి ఇల్లందు సిహెచ్‌పి కి బొగ్గు రవాణా చేస్తున్న శ్రీదేవి కోల్ ట్రాన్స్పోర్ట్ యాజమాన్యానికి, ఇల్లందు, టేకులపల్లి లారీ ఓనర్స్‌కి మధ్య ఉన్నటువంటి బొగ్గు రవాణా సమస్య ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్‌ల జోక్యంతో సద్దుమణిగింది. ఈ విషయమై ఆదివారం స్థానిక ఇల్లందు గెస్ట్ హౌస్ నందు ఇరువర్గాల సభ్యులతో చర్చలు జరపగా శ్రీదేవి ట్రాన్స్ పోర్ట్ గుత్తేదారుడు, ఇల్లందు, టేకులపల్లి లారీ ఓనర్ లు రాజీ పడ్డారు. ఈ సందర్భంగా కోయగూడెం కోల్ ట్రాన్స్పోర్ట్ ను వెంటనే ప్రారంభిస్తామని ఇస్తామని శ్రీదేవి లారీ ట్రాన్స్పోర్ట్, లోకల్ లారీ ఓనర్స్ తెలిపారు. సమస్యను సామరస్యంగా పరిష్కరించిన శాసనసభ్యులు కోరం కనకయ్య కు, ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ కు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డి వెంకటేశ్వర్లు, ఏఐటీయుసి నుండి అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఐఎన్‌టీయుసి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన జీవనం కోసం కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలి

**–ఐఎఫ్ టియు ఇల్లందు ఏరియా మహాసభలో వక్తల పిలుపు**





ఇల్లందు టౌన్ సూర్య (మేజర్ న్యూస్).– హక్కుల రక్షణ కోసం, మెరుగైన జీవనం కోసం కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని ఇల్లందు మాజీ శాసనసభ్యులు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు గుమ్మడి. నరసయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్. మధుసూదన్ రెడ్డి, షేక్.యాకుబ్ షావలి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఆదివారం భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్ టియు) ఇల్లందు ఏరియా ఐదవ,మహాసభ, ప్రాంగణానికి, అమరులు రాపర్తి ఎల్లయ్య కుమ్మరి కుంట్ల ముకుందం నామకరణం చేశారు. అనంతరంమల్లెల వెంకటేశ్వర్లు అధ్యక్షత జరిగిన సభలోవారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందు తరాల కార్మిక వర్గం పోరాడి, రక్త తర్పణ చేసి హక్కులు సాధిస్తే, నేటి పాలకులు హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలలో కాంట్రాక్టీకరణ, ప్రైవేటీకరణను పెంచి పోషిస్తూ పర్మినెంట్ కార్మికులు చేయవలసిన స్థానాలలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను నియమించుకొని తక్కువ వేతనాలు చెల్లిస్తూ కార్మికుల శ్రమను కారు చౌకగాదోచుకుంటున్నారని, పర్మినెంట్ కార్మికుల సంఖ్యను తగ్గిస్తూ, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల సంఖ్యను పెంచుతున్నారని విమర్శించారు. పర్మినెంట్ కార్మికులతో సమానంగా కాంట్రాక్ట్ ,అవుట్సోర్సింగ్ కార్మికులు కూడా పనిచేస్తున్నప్పటికీ వారి పట్ల ప్రభుత్వాలు, యాజమాన్యాలు వివక్షను చూపుతున్నాయని విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులు, పర్మినెంట్ కార్మికులు ఒకే రకమైన పనిచేస్తే వారి వేతనాలలో వ్యత్యాసం ఉండకూడదని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ, ప్రభుత్వాలు గానీ ,యాజమాన్యాలు గానీ పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులలో కార్మిక వర్గానికి తమ హక్కుల రక్షణ కొరకు, మెరుగైన జీవనంకోసం పోరాటం తప్ప మరో మార్గం లేదన్నారు. గతంలో కార్మిక వర్గం సాధించుకున్న ఏ హక్కులైనా ప్రభుత్వాల, యాజమాన్యాల దయా, దాక్షిణాలపై రాలేదని, కార్మికుల పోరాటాల ఫలితంగానే వచ్చాయనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. కార్మికుల హక్కుల కోసం, మెరుగైన జీవనం కోసం ఐఎఫ్ టియు నిరంతరం పోరాడుతుందన్నారు. కార్మికుల హక్కుల రక్షణ కొరకు, మెరుగైన జీవనం కోసం కార్మికులు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహాసభ ప్రారంభానికి ముందు యూనియన్ జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి ఆవిష్కరించారు. కార్మికుల హక్కుల కోసం చనిపోయిన అమరులైన నాయకులకు రెండు నిమిషాలు సంతాపం తెలియజేశారు. ఈ మహాసభలో, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు డివిజన్ సహాయ కార్యదర్శి రేస్ బోస్, వై గోపాలరావు,మోటర్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, మాజీ కౌన్సిలర్ రేసు సరిత, ఐఎఫ్టియు నాయకులు వీరన్న, గురునాథం, రఘు, గూగుల్ లక్ష్మణ్, బోళ్ల సీతారాములు, సిహెచ్ కుమార్, బాలుచౌహాన్ నరేష్, మహమ్మద్ రఫీ, రాజు, ఈసాలవెంకన్న గోపి,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి చేయుతనదించిన నయీామ్ ఖురేషి



కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– కొత్తగూడెం పాత బస్సు డిపో ఏరియా మసీదులో న్యూ గొల్లగూడెం వాసి మహమ్మద్ రఫాత్ కుమార్తె మహమ్మద్ ముబీనా ఖమ్మం కు చెందిన పాషా కుమారుడు షేక్ ఆఫ్రిడ్ పాషా లకు ఓల్డ్ డిపో మసీదులో వక్ఫ్ బోర్డు ఖాజి ద్వారా వివాహం జర్పించి వధువువర్లకు పెళ్లి కానుకగా అవసరమైన ఫర్నిచర్,వంట సామాగ్రిని అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ నాయకులూ నయీామ్ ఖురేషి మాట్లాడుతూ తన సంపాదనలో కొంతభాగం నిరుపేదల వివాహలకు పెట్టడం తన తండ్రి రహీం ఖురేషి ద్వారా నేర్చుకున్నానని ,ఇదే సంప్రదాయాన్నిఇప్పటికి తను కొనసాగిస్తున్నని అభిప్రాపడ్డారు. ఈ పెళ్లి కారిక్రమంలో పెళ్లి కూతురు , పెళ్లి కొడుకు బంధువుల తో పాటు, రైల్వే మసీదు జనరల్ సెక్రటరీ మహమ్మద్ అమీర్ క్వాద్రి ,జాఫర్ ఖురేషి , మైనుద్దీన్, ఆంద్రాబ్యాంక్ జానీ,సెక్రటరీ ఆఫ్సర్,బాబుజాని,సీనియర్ అడ్వకేట్ రజాక్ , జుబేడ్ ఆలం, రహీం ఖురేషి , మసీద్ కమిటీ సభ్యులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# ముమ్మరంగా ప్రారంభమైన వ్యవసాయ పనులు

**– పత్తి విత్తనాలు పెడుతూ పనుల్లో నిర్మగ్నమైన రైతులు**





చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–మండల వ్యాప్తంగా వ్యవసాయ పనులు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి. మృగశిర కార్తె ప్రవేశంతో వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు వచ్చాయి. అలాగే మండల వ్యాప్తంగా రెండు రోజులుగా చిరుజల్లు కురవడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ఆదివారం మండల పరిధిలోని చంద్రుగొండ, తిప్పనపల్లి, తుంగారం, రేపల్లెవాడ, పోకలగూడెం, బెండలపాడు, గుర్రాయిగూడెం, గానుగపాడు, రావికంపాడు, గ్రామాల్లో రైతులు పొలం పనుల్లో నిమగ్నమయ్యారు. పొలాల్లో పత్తి గింజలు పెడుతున్నారు. వరి నాట్లు వేసేందుకు వరి మండ్లు, సిద్ధం చేస్తున్నారు. ఇప్పటివరకు వ్యవసాయ పనులకు వాతావరణం అనుకూలించడంతో రైతులు వ్యవసాయ పనుల్లో పూర్తిస్థాయిలో నిమగ్నం అయ్యారు. ఈ సంవత్సరం ఆశించిన మేర వర్షాలు పడి పంటలు బాగా పండాలని రైతులు ప్రకృతిని వేడుక్కుంటున్నారు.

# బీఎస్పీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడిగా గుగులోతు వెంకటేశ్వర్లు నియామకం

లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్) – బహుజన్ సమాజ్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడుగా రేగళ్ల పెద్ద తండాకు చెందిన గుగులోతు వెంకటేశ్వర్లును బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు ఆదివారం నియమించారు. ఈ సందర్భంగా గూగులోతు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటించి పూర్తిస్థాయి బూత్ కమిటీల నియామకం చేస్తానని అదేవిధంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని పంచాయతీలలో బీఎస్పీ గెలుపునకు కృషి చేస్తానని రేగళ్ల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న పట్టాల సమస్యకు ప్రజలను మమేకం చేసి దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం పోరాటాలు చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ,జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు లకు ధన్యవాదాలు తెలిపారు. లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడిగా నియమితులైన గూగుల్ వెంకటేశ్వర్లును నాగుల రవికుమార్, మాలోతు వీరు నాయక్, వినయ్, జార్పుల అశోక్, తాటిపాముల హరికృష్ణ, తదితరులు అభినందించారు.



# ఇర్ప పొట్టయ్య మరణం విప్లవ కార్మికోద్యమానికి లోటు గుమ్మడి నరసయ్య, జె.సీతారామయ్య.





ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-హమాలి కార్మిక ఉద్యమంలో అలు పెరుగని కార్మిక నాయకుడి గా ఎదిగిన కా.ఇర్పపొట్టయ్య మరణం కార్మికోద్యమానికి తీరని లోటని తన హమాలీ కార్మిక జీవితంలో 40 సంవత్సరాలపాటు సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని ఉద్యమాలకు అగ్రగామిగా నిలిచాడని నేటి కార్మిక వర్గం కా.పొట్టయ్యను ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నేత జె. సీతారామయ్య, మాస్ లైన రాష్ట్ర నేత మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. ఆదివారం ఇల్లందు మండలం వేపలగడ్డ గ్రామంలో కామ్రేడ్ ఇర్పా పొట్టయ్య సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సంస్మరణ సభలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న సీతారామయ్య, గుమ్మడి నరసయ్యలు వారి పార్టీ శ్రేణులు కామ్రేడ్ పొట్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ పొట్టయ్య ఒక ప్రక్క కార్మిక నాయకుడిగా పనిచేస్తూనే మరో ప్రక్క ఆదివాసి గిరిజన పేదల సమస్య పరిష్కారం కృషి చేశాడని, కష్టజీవుల కన్నీటి బాధలను అర్థం చేసుకొని భూమి



భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం ప్రజారాజ్యం కావాలని అందుకు నూతన ప్రజాస్వామిక విప్లమే పరిష్కారంగా భావించి సిపిఐ ఎమ్మెల్ పార్టీలో తుది శ్వాస విడిచే వరకు పనిచేశాడని వారు అన్నారు. కామ్రేడ్ పొట్టన్న జీవితం కార్మిక వర్గానికి ఎంతో ఆదర్శ పూరితమైందని కార్మిక సమస్యల కోసం పోరాడుతూ ఆదివాసి హక్కుల కోసం, అడవుల మనుగడ కోసం తన జీవితాన్ని అంకితం చేశాడన్నారు. సమ్మక్క,సారక్క, కోటన్న, బిర్సాముండా,కొమరంభీమ్,బాటన్న ,బొర్ర వీరస్వామి,పూనెం లింగన్న కామ్రేడ్ పొట్టన్న లు చూపిన బాటలో ముందుకు సాగాలని వారు పార్టీ శ్రేణులకు యువతకు పిలుపునిచ్చారు.

అక్షరం ముక్కరాని పొట్టన్నకు కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు,ముఖ్తార్ పాష, రమేష్ తదితర ఐఎఫ్టియు నాయకులు అందించిన సహాయ సహకారాలతో మంచి కార్మిక నాయకుడిగా అభివృద్ధి చెందాడని శ్లాగించారు.మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధా నాలతో ఆదివాసి హక్కులను బక్షీస్తున్నదని పిడికెడు మంది కార్పొరేట్ సంస్థల కడుపు నింపేందుకు వందల కోట్ల ప్రజల కడుపులు మాడుస్తున్నాడని ఇందులో భాగంగా అడవుల్లో ఉన్న ఖనిజ సంపదలను, వనరు లను ఆదానీ,అంబానీలకు అప్పగించడానికి పూనుకుంద న్నారు.ఈ సభలో భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఎండి.రాసుద్దీన్,జిల్లా కార్యదర్శి ఎస్.కే.యాకూబ్ షావలి,జిల్లా నాయకులు కొండపల్లి శ్రీనివాస్, వేలిమీశెట్టి వీరన్న,సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల నాయకులు వజ్జ మధు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మోకాళ్ళ ముత్తయ్య, పి.లింగయ్య,సంపత్, కనకయ్య, వెంకన్న,బోసు,మధు,సమ్మయ్య, రామనాధ%శీ%, అంజయ్య, గొగ్గిల కోటయ్య,కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా భూదేవి పండగ..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలోని వెంకటాపురం గిరిజన గ్రామంలో ఆదివాసులు ఆదివారం భూదేవి పండగను వైభవంగా జరుపుకున్నారు. ఆదివాసులు ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయ పద్ధతులు, కట్టుబాటు , వారి జీవనశైలికి అనుగుణంగా భూదేవి పండుగను జరిగింది. ఈ సందర్భంగా వారు గ్రామదేవతకు నైవేద్యం సమర్పించి, అడవి బాట పట్టి ఇప్పచెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం గ్రామ దేవతకు బోనాలు సమర్పించి సహపంక్త భోజనం చేస్తారు. రెండవ రోజు గ్రామ దేవతకు పూజలు చేసి మహిళలు సంప్రదాయ నృత్యాలు చేస్తారు. ఆ రోజు నుండి వ్యవసాయ పనులు ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయకులు మాట్లాడుతూ ఆదివాసులు గిరి పుత్రులకు నమ్ముకున్న బతుకుతరివే వారికీ దైవంతో సమానం, వనాలే వారి దేవుళ్ళు దేవతలుగా కొలుస్తామని, తొలకరి జల్లులు కురిసే వేళ ఎంతో వైభవంగా భూమి తల్లి కి పూజలు చేస్తామని, పూజల తర్వాత నాగలపట్టి భూమాతను కరుణించమని కోరుతూ, పంటసీరులు కురిపించమని వేడుకుంటూ భూదేవి పండగను జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు చింతం నర్సింహ, మడి గోపి, మడి రాజు, జవ్వాజి వీరభద్రం, శివ, పొట్టి, రాజు, కమల, మహాలక్ష్మి, శ్యామల, ధనలక్ష్మి, గేయ, తదితరులు పాల్గొన్నారు.



# బీసీ వసతి గృహంలో చేరుటకు దరఖాస్తులు ఆహ్వానం

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్ )- అశ్వాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహంలో ఈ విద్యా సంవత్సరంనకు దరఖాస్తు చేసుకొనుటకు నిరుపేద బాలురకు నాణ్యమైన విద్యను అందించడానికి బాలుర నుండి దరఖాస్తులు ఆహ్వానించనైనది. వసతి గృహంలో ఉంటూ స్థానిక పాఠశాలలో 3 వ తరగతినుండి 10వ తరగతి వరకు చదువుకోవచ్చును.

**-వసతి గృహంలో సదుపాయాలు**

నాలుగు జతల యూనిఫామ్ దుస్తులు , ప్లేటు గ్లాసు ఉచితంగా ఇవ్వబడతాయి. నోట్ బుక్స్ స్టడీ మెటీరియల్స్ పుస్తకాలు , సన్న బియ్యం తో భోజనం,ఆదివారం రోజు చికెన్ తో మధ్యాహ్న భోజనం , మెనూ ప్రకారం పాలతో రాగి మాల్స్, టిఫిన్స్ స్నాక్స్, గుడ్డు, అరటిపండు పెరుగు, కూరగాయలతో రుచికరమైన భోజనం ఇవ్వబడుతుందని తెలిపారు . ఇంటిని మరిపించే వాతావరణం పరిసరాలు మా ప్రత్యేకత.వసతి గృహంలో ప్రవేశం కొరకు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు తెచ్చుకోవాలి .పూర్తివివరాలకై టి వి నరసింహారావు బీసీ హాస్టల్ వార్డెన్,బీసీ వసతి గృహం,అశ్వాపురం సంప్రదించాలన్నారు .



# ఉర్దూఘర్ పై వస్తున్న తప్పుడు ప్రచారాలు నమ్మకండి-నయీమ్ ఖురేషి

## -రానున్న రోజుల్లో కులమతాలకు అతీతంగా ఉర్దూఘర్ ని సుందరంగా తీర్చిదిద్దుతాం



కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-ఆదివారం ఉర్దూఘర్ లో జరిగిన ఉర్దూఘర్ కమిటీ, పట్టణ ముస్లిం మత పెద్దల సమావేశమై ఉర్దూఘార్ కమిటీ పై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ ఇటువంటి ఆరోపణలను పునరావృతం కాకుండా ఉండాలని ఎవరైనా కమిటీపై తప్పుడు ఆరోపణ చేస్తే చట్టరీత్యా చర్య తీస్కో కుంటామని ఉర్దూఘర్ అధ్యక్షులు నయీమ్ ఖురేషి తెల్పిపారు. ఉర్దూఘర్ లో తమకు అవకాశం రాలేదని కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని వీరి వెనుక ఉండి కొంతమంది నాయకులు తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆయన అన్నారు. టెంట్ హౌస్, డెకరేషన్ కమిటీకి సంబంధం లేదని గతం కన్నా ఇప్పుడు టెంట్ హౌస్, డెక్రేషన్ నిరుపేదలకు అతి తక్కువ ఖర్చుతో అందుబాటలో ఉందన్నారు. త్వరలో కమిటీ ఆతోరైస్ టెంట్ హౌస్, డెక్రేషన్ పై తీర్మానం చేయడం జరుగుతుందన్నారు. అతి త్వరలో అంధకారం లో ఉన్న ఉర్దూఘర్ ని మ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహాయ సహకారాలతో ఉర్దూఘర్ రినోవేషన్ తో పాటు ఉర్దూఘర్ ఎదురుగ ఉన్న దుకాణాలు తోలుగించి ఒక అందమైన ఉర్దూఘర్, షాదీ ఖానా కుల మతాలకు అతీతంగా కొత్తగూడెం పట్టణ ప్రజలకు అందుబాటలోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూఘర్ వైస్ ప్రెసిడెంట్ మెహెమూద, ట్రెజరర్ జావీద్ సటే, ఎగ్జిక్యూటివ్ మెంబెర్ రుక్సానా, ఎండి గౌస్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఏ రజాక్, గౌస్ మయినుద్దీన్, ఎస్.కె జానీ పాషా, ఎ ఎస్ జె మాజీ ఆదక్షులు అమీర్ ఖాద్రి, ఎఎస్జె జనరల్ సెక్రటరీ యకూబ్ ఖాద్రి, సిరాజ్, మహబూబ్ ఖాదిరి, బాబు జానీ, యాహుబ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ మల్లన్న గెలుపు కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపు

## -అభినందించిన ఎమ్మెల్సీ ఎన్నికల కో-ఆర్డినేటర్, టీపీసీసీ సభ్యులు నాగాసీతారాములు

సుజాతనగర్ ,సూర్య (మేజర్ న్యూస్ )- ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం, టిజెఎస్ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపు అందుకుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కో-ఆర్డినేటర్, టీపీసీసీ సభ్యులు నాగాసీతారాములు అన్నారు. ఆదివారం హైదరాబాద్ లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను కలసిన నాగా సీతారాములు ఆయనికి బొకే అందిచి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతు పట్టభద్రుల ఎమ్మెల్సీగా మల్లన్న గెలుపు కాంగ్రెస్ గెలుపుతో పార్టీలో ఉత్తేజాన్ని నింపిందన్నారు.

-సీతారామన్న మీ ప్రోత్సాహం మరువలేను : తీన్మార్ మల్లన్న

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాగా సీతారాములు చేసిన ప్రచారం తనకు తెలుసనీ, కార్యకర్తలు పిలిస్తే పలికే నాయకుల్లో సీతన్న కు ఉన్న పేరు గురించి, జిల్లాలో ఆయన మంచి ఆదరణ ఉన్న వ్యక్తి అని తీన్మార్ మల్లన్న అన్నారు. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ కార్యకర్తలకు మనోధైర్యాన్ని నింపే వ్యక్తిగా నాగా సీతారామన్నకున్న పేరు ప్రఖ్యాతుల గురించి తనకు తెలుసని ఎమ్మెల్సీ గా తన గెలుపులో సీతారామన్న కృషిని తాను మరువలేనంటూ తీన్మార్ మల్లన్న ఆత్మీయ ఆలింగనం చేసుకొని సన్మానం చేశారు.



# ప్రజా ప్రభుత్వంలో పైరవీలకు తావులేదు

**అర్హులైన వారికే పెన్షన్**

**తిరుమలాయపాలెం మండల పర్యటనలో**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-
ప్రజా ప్రభుత్వంలో ఎలాంటి పైరవీలకు తావులేదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అక్రమ పద్ధతిలో పెన్షన్ పొందిన వాటిని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన వారికే పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తిరుమలాయపాలెం మండల పర్యటనలో భాగంగా తిరుమలయపాలెం, రమణ తండా, బీసరాజుపల్లి, వెదుళ్ళచెర్వు, పిండిప్రోలు, తెట్టలపాడు, కేశవాపురం, తిప్పారెడ్డి గూడెం, అజ్మీరా తండా, జల్లెపల్లి, జోగులపాడు, హైదర్ సాయిపేట, పడమటి తండా, పాతర్లపాడు, గోల్ తండా, చంద్రు తండా, ఇస్లావత్ తండా, మహ్మదాపురం, కుక్కల తండా, మేకల తండా, దమ్మాయిగూడెం తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల కష్టఫలితంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇళ్ళ స్థలం,ఇళ్ళు ఇచ్చే బాధ్యత తనదన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అనర్హులు పైరవీలు చేసి పెన్షన్ తీసుకుంటే విచారణ చేపట్టి వాటన్నింటినీ ఆపేస్తామని తెలిపారు. అర్హులైన పేదలకు పెన్షన్ ఇవ్వాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.రెవెన్యూ అధికారులు గ్రామాల్లో సభలు పెట్టి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం కానీ భూమి సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు.ఇళ్ళ పై నుంచి వెళ్లిన హై టెన్షన్ విద్యుత్ లైన్లను కూడా రెండు నెలల్లో మార్పిస్తామని చెప్పారు. వర్షాకాలం సాగుకు చివరి భూముల వరకు నీళ్లు వచ్చే విధంగా అధికారులు చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మంత్రితో పాటు కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ పోట్ల కిరణ్ ఉన్నం రాజశేఖర్ మేకల సైదులు తిరుమలాయపాలెం సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు ఎంపీడీవో శేషాద్రి తాసిల్దార్ పీవీ రామకృష్ణ మండల వ్యవసాయ శాఖ అధికారి నా రెడ్డి సీతారాం రెడ్డి ఎంపీఓ రాజేశ్వరి విద్యుత్ శాఖ డీఈ సిహెచ్ నాగేశ్వరరావు ఏఈ రవికుమార్ ఇరిగేషన్ ఇరిగేషన్ డి ఈ రమేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు చామకూరి శ్రీనివాస్ గుగ్గిళ్ళ అంబేద్కర్ మేకల సత్యనారాయణ ఖమ్మం కార్పొరేటర్ దొడ్డ నగేష్ దొడ్డ గురవయ్య దూదిమెట్ల వెంకట్ రావూరి యాకయ్య తాతా బిక్షమయ్య మెట్టు రవి ఉన్నం రమేష్ వార వెంకటేశ్వర్లు బైరి మౌనిక కే మోహన్ రావు మహేష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోడ చందు బి కోటి సిమ్లా నాయక్ నల్లబెల్లి లింగయ్య జడల నగేష్ రామ సహాయం వెంకట్ రెడ్డి డీలర్ మదర్ షేక్ కరీం కుర్నవల్లి మోహన్ రావు దాసరి భద్రయ్య షేక్ ఖాదర్ షేక్ డాన్ ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## పిండిప్రోలులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైబ్రరీ మంజూరు చేస్తా

**రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
పిండి ప్రోలు గ్రామంలో జూనియర్ కళాశాల ఉన్నందున డిగ్రీ కళాశాల లేకపోవడంతో తిరుమలాయపాలెం మండలం కాకరవాయి జూపేడ సోలిపురం పైనంపల్లి సుబ్లేడు సుదూర ప్రాంతాల నుండి డిగ్రీ కాలేజీ అందుబాటులో లేనందున ఖమ్మం వెళుతున్నారని పిండిప్రోలు లో ఒక ప్రభుత్వ కళా జూనియర్ కళాశాల ప్రైవేట్ కళాశాల ఉన్నందున డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని స్థానికుడు ఖమ్మం కార్పొరేటర్ దొడ్డ నగేష్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి అదే సభలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి పిండిప్రోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం కృషి చేస్తానని దీనికోసం సర్వే చేయించి తప్పకుండా కళాశాల మంజూరు చేస్తానని మంత్రి గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు అదే విధంగా లైబ్రరీ ఏర్పాటు త్వరలోనే నెరవేరుతుందని ఆయన ప్రజల అర్షద్వానాల మధ్య తెలిపారు గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం సైడ్ కాలువల నిర్మాణం ఇందిరమ్మ ఇండ్లు తప్పకుండా అర్హులైన పేదలకు మంజూరు చేస్తానని తెలిపారు గ్రామాల్లో లింకు రోడ్ల నిర్మాణం వచ్చే సంవత్సరం పూర్తి చేస్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేటర్ నాగేష్ తిరుమలాయపాలెం సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు కాంగ్రెస్ మండల యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్ దొడ్డ గురవయ్య రావూరి యాకుబ్ రావు మెట్టు రవి గోపోజి రఘు కే విజయరావు షేక్ జానీ షేక్ సలీం జైల లాలు నజీర్ తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కామేపల్లి సూర్యమేజర్ న్యూస్** జడ్పీఎస్ఎస్ ఎం జె పల్లి 2004-05 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఈరోజు ముచ్చర్ల వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్ జరిగినది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వారి యొక్క జ్ఞాపకాలను మధుర స్నేహితులను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడపడం జరిగినది అదేవిధంగా స్నేహితులు వారి వారి కుటుంబ సభ్యులతో ఈ కార్యక్రమానికి హాజరై వారి పిల్లలతో సరదాగా ఆటలు ఆడుకుంటూ ఉపాధ్యాయులతో విలువైన విషయాలను షేర్ చేసుకుంటూ వారి గత మధురస్మృతులను వేసుకుంటూ చక్కని ఆహ్లాదమైన వాతావరణంలో ఈ యొక్క పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం జరిగినది ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులైనటువంటి కర్నాటి నరేష్ గోపీచంద్ ఉదయ్ కోటేశ్వరరావు అనిల్ కుమార్ ఉపేందర్ వెంకటేశ్వర్లు అనిల్ తదితరులు పాల్గొన్నారు

## మజ్జిగ వితరణ



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 9 పట్టణంలో ఆదివారం పట్టణానికి చెందిన కాటేపల్లి నరసింహారావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో (ట్రస్ట్ ఫౌండర్ కాటేపల్లి రజనీకాంత్ కల్లూరు బస్టాండులో ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినారు. 70 రోజుల మజ్జిగ పంపిణీ (రజినీకాంత్ వారి తండ్రి అయిన కాటేపల్లి నరసింహారావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. టీం సత్తుపల్లి తరపున ప్రయాణికుల తరపున కాటేపల్లి నరసింహరావు ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ,ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసిన రజినీకాంత్ వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి రజనీకాంత్ వారి కుటుంబ సభ్యులు, సత్తుపల్లి ఆర్టీ సీ సిబ్బంది, ప్రయాణికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామోజీరావుకు"వైరా కమ్మజనసేన సేవా సమితి" ఘన నివాళి

వైరా.సూర్యమేజర్ న్యూస్:ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి చెందిన సందర్భంగా వైరా కమ్మ జనసేన సమితి ఆధ్వర్యంలో ఆయనకు ప్రగాఢ నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కమ్మజన సేవా సమితి అధ్యక్షులు చింతనపు వెంకటేశ్వరరావు కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావ్ సూర్యదేవర శ్రీధర్ శ్రీరామనేని విజయభాస్కర్ కర్నాటి హనుమంతరావు మేదరమెట్ల శ్రీనివాసరావు చావా శ్రీనివాసరావు పొడపాటి నాగేశ్వరరావు ఏనుగు హనుమంతరావు సూర్యదేవర శ్రీమంత్ మాడపాటి కిషోర్ బండారుపల్లి రవి తోటకూర శ్రీకాంత్ పర్చూరు రాము ఏనుగు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వైరా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావుకు ఘన నివాళి అర్పించినారు. వైకానియోజకవర్గ ఇన్చార్జ్ చెరుతూరిచలపచిరావు టౌన్అద్యక్షులుమన్నెపల్లిప్రదీప్. అంజీరావు.తదితరులునివాళులర్పించినారు.



## కారేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూన్9)మండల కేంద్రంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2003-04 విద్యాసంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళం ఘనంగా జరుపుకున్నారు.ఈసందర్భంగా నాటి గురువులు కారేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ..విద్యార్థుల చదువుల్లో గురువులతో పాటు తల్లిదండ్రులది కీలకపాత్రన్నారు.తల్లిదండ్రుల సహకారంతోనే గురువులు తమ శిష్యులకు నాణ్యమైన విద్యాబోధనను అందించగలరన్నారు.నాటి విద్యార్థులు సుమారు రెండు దశాబ్ధాల తర్వాత తాము చదువుకున్న ప్రదేశంలో ఒకే వేదికపై చేరుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకోవటం అభినందనీయమన్నారు.అనంతరం పూర్వవిద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రామయ్య ఝాన్సీ,భారతిఝాన్సీ, బ్రహ్మారెడ్డి,విజయ కుమార్,శ్రీలత,ఉమ, విజయకుమారి,పద్మావతి,వీరభద్రం, మురళి,ప్రసాద్,రాజు,నూర్జహాన్,సంపత్, సత్యం,స్వాతి,హేమ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# షాపుల గుమస్తాల సమస్యలను పరిష్కరించాలి



**గుమస్తాల సంఘం కార్యదర్శి మల్లూరు**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
గుమస్తాలకు అండగా వ్యవసాయ కార్మిక సంఘం అండగా ఉంటుందని వ్యకాస జిల్లా కమిటి సభ్యులు గాయం తిరుపతరావు అన్నారు. పోరాడి సాధించుకున్న షాపు గుమస్తాల హక్కులను బీజేపీ మోడీ సర్కారు కాలరాసిందని సీఐటీయూ అనుబంధ షాప్ గుమాస్తా ల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ ఆరోపించారు. ఆదివారం మండల పరిధిలోని వి.ఎం.బంజరలోని చలమాల సూర్యనారాయణ భవనంలో చీపి మారేశ్వరరావు అధ్యక్షతన జరిగిన షాప్ గుమస్తాల సమావేశంలో మల్లూరు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్ లు తెచ్చికార్మికులను పనిలో నుండి తొలగించిన సమయంలో కార్మికాధికారుల ద్వారా యాజమాన్యాలతో బేరసారాలు జరిపే హక్కును తొలగించారని,గుమాస్తాలకు ప్రసవ,వివాహా,మరణ సమయంలో ఇచ్చే సహాయాల సొమ్ము పెంచాలనిడిమాండ్ చేశారు. దుకాణాల లైసెన్స్ రెన్యువల్ సమయంలో వెల్ఫేర్ ఫండ్ కార్మిక శాఖకు చెల్లించడం లేదని దీంతో గుమస్తాలకు వచ్చే బెనిఫిట్స్ రావడం లేదని అన్నారు. నూతన దుకాణాల రిజిస్ట్రేషన్ లకు రెన్యువల్స్ కు వెల్ఫేర్ ఫండ్ వసూలుకు జిల్లా కలక్టర్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ ఆదాయానికి లాభం చేకూర్చుతూ గుమస్తాలకు న్యాయం జరిగేలా చూడాలని చంద్రశేఖర్ కోరారు. దుకాణాలలో,ఫ్యాక్టరీలలో గతంలో మాదిరిగా తనిఖీలు నిర్వహించే అధికారాలు సహాయ కార్మికాదికారులకు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు గాయం తిరుపతిరావు మాట్లాడుతూ గుమస్తాలందరు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం అండగా వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమస్తాలు మోదుగుముడి నరసింహారావు, కాటినేని రామారావు, జీడిమళ్ళ హుస్సేన్, చల్లా నరసింహారావు, చిరగా కృష్ణ, ఆచంటి కృష్ణప్రసాద్, చెన్నకేశవులు, కొప్పుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు ఆరికట్టాలి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ పల్లెలోకి వచ్చే నకిలీ విత్తనాలను అరికట్టాలని సీపీఐ మండల నాయకులు కాశిబోయిన అయోధ్య డిమాండ్ చేశారు.మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...సీజన్ లో రైతులను మోసం చేసేందుకు వివిధ రకాల కంపెనీల కు చెందిన వారు వస్తుంటారని అన్నారు.వీరి పట్ల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులకు సాగు విధానాలు, విత్తన ఎంపిక తదితర విషయాల పై అవగాహన కల్పించాలని కోరారు. సబ్సీడీ పై అందించే యంత్రాలు,విత్తనాలు, ఎరువులు వెంటనే అందించే ఏర్పాట్లు చేయాలని కోరారు.ఏళ్ల తరబడి రైతులకు యంత్ర పరికరాలు అందించటం లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వమైనా వెంటనే యంత్ర పరికరాలను అందించే ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.విత్తనాలు, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘ నాయకులు కే. భద్రమ్మ,కే.రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్వేత కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ ను ప్రారంభించిన వల్లాల

### ఉచిత శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలి

### కొత్త కొత్తూరు మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ కంప్యూటర్ ఉచిత శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని కొత్తకొత్తూరు మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ సూచించారు. మండల కేంద్రంలో శ్రీ శ్వేత కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రం ను ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితులలో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పని సరి గా మారిందని అన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థులు,గృహిణీలు, ఉద్యోగులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. తీసుకున్న కోర్స్ లు పూర్తైయిన తరువాత వారికి సర్టిఫికెట్ లు కూడ ఇస్తారని తెలిపారు.కంప్యూటర్ నేర్చుకుని స్వయం ఉపాధి కూడ పొందవచ్చునని పేర్కొన్నారు.ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చిన నిర్వహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్,నిర్వహకులు కిరణ్ కుమార్,శ్వేత గ్రామ పెద్దలు గపార్,కడియాల, నగేష్,గోళ్ళ లక్ష్మీనారాయణ,కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతన చట్టాలను అమలు చేయాలి






కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....
వివిధ పరిశ్రమలలో కనీస వేతన చట్టాలను అమలు చేసే పరిస్థితి లేదని తక్షణమే వాటి అమలుకై పూనుకోవాలని లేకపోతే పోరాటం తప్పదని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వెంకన్న పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండల కేంద్రంలో ఐ ఎఫ్ టి యు పాలేరు ఏరియాకమిటీ. కార్యదర్శి కాంపాటి మధు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వెంకన్న ప్రసంగిస్తూ ఈ దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు అవుతున్న ఇప్పటివరకు కనీస వేతన చట్టాలను అమలు చేపించడంలో ఈ ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని బడా పెట్టుబడి కార్పోరేటు సంస్థలకి ఊడిగం చేస్తూ పబ్బం గడుపుతున్నారని వారన్నారు. రెక్కాడితే డొక్కాడని ఎంతోమంది కార్మికులు తమ పొట్టకూటి కోసం పని చేస్తుంటే వారికి వచ్చే వేతనాలలో కూడా కోతలు విధిస్తూ ఎట్టి చాకిరి చేపించుకుంటున్నారని వారు అన్నారు.కేంద్ర ప్రభుత్వం 44 లేబర్ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ గా చేసి కార్మిక హక్కులను కాలరాయడం కోసం పూనుకుందని వారన్నారు.బిజెపి ఇతర రాష్ట్రాలలో ఈ నాలుగు లేబర్ చట్టాలను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని కోరారు.వివిధ పరిశ్రమలలో 73 జీవోలని కనీస వేతన చట్టంగా అమలు చేసే పరిస్థితి చేపించే పరిస్థితి ఈ ప్రభుత్వాలకు లేదని వారన్నారు చట్టాలు ఉన్నోడి చుట్టాలుగా మార్చుకొని కార్మిక హక్కులను కాలరాస్తూ బానిస వర్గంలోకి తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు.అనేక ప్రభుత్వ రంగ సంస్థలని కేంద్ర ప్రభుత్వం ప్రవేట్ పరం చేస్తూ ఆదానీ అంబానీ జేబు సంస్థగా మార్చడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం పూనుకున్నదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక సంఘాలను టార్గెట్ చేస్తూ కొత్త జీవోలను కొత్త చట్టాలను తీసుకొస్తూ కార్మికులని కార్మిక సంఘాలకు దూరం చేస్తుందని అదే క్రమంలో బిజెపి,ఆర్ఎస్ఎస్ తన భావాజాలాన్ని కార్మిక వర్గంలో తీసుకువచ్చి వారిని కార్మిక సంఘాలకు దూరం చేస్తున్నారని వారన్నారు.కార్పొరేట్ సంస్థలైన ఆధాని అంబానీలకు కార్మికుల శ్రమదోపిడి దోచి పెడుతున్నారని ధ్వజమెత్తారు..ఈ క్రమంలోనే కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని తమ చట్టాలను కాపాడుకోవాలని వారన్నారు.కనీస వేతన చట్టాలను అమలు చేయకపోతే కార్మికులతో ఏకమై భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించుకొని పోరాటం నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకత్వం నలగాటి రమేష్ చావా వెంకటేశ్వరరావు కందుకూరి నాగన్న నలగాటి సురేష్ మంద పవన్ మల్లెబోయిన అశోక్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం లో ప్రవేశాలకు

### ఈ నెల 11 న లాటరీ పద్ధతిలో ఎంపిక

**షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడుతున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం నకు సంభందించి2024-2025 విద్యా సంవత్సరంనకు 1 వ తరగతి నాన్ రెసిడెన్సియల్, 5వ తరగతి రెసిడెన్సియల్ లో లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థినీ విద్యార్థుల ఎంపిక ఈ నెల 11 న స్థానిక డి.పి.ఆర్.సి .మీటింగ్ హల్ (నూతన మున్సిపాలిటీ కార్యాలయం వెనుక )లో జిల్లా సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.1వ తరగతి విద్యార్థుల ఎంపిక ఉదయం 11 గంటలకు, 5వ తరగతి విద్యార్థుల ఎంపిక మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించడం జరుగుతుందని,దరఖాస్తు చేసుకున్న విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావాలని కోరారు.

# గ్రామపంచాయతీ వర్కర్ల వేతనాలు వెంటనే చెల్లించాలి



చింతకాని సూర్య మేజర్ న్యూస్:- మండల పరిధిలో 26 గ్రామ పంచాయతీలో పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ వర్కర్ల వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా ఏరియా కార్యదర్శి కే శ్రీనివాసులు డిమాండ్ చేశారు ఆదివారం మండల పరిధిలో నాగులవంచ గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూజూన్ 16 ఆదివారం ఐ ఎఫ్ టి యు ఖమ్మం ఏరియా 5 వా మహాసభను జయప్రదం చేయండి. గత మూడు సంవత్సరాల్లో వేసిన కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తులో కార్యక్రమాన్ని రూపొందించుకోవడానికి ఈ మహాసభలు జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు ఈ సభలకు గ్రామపంచాయతీ కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరారు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లనుహాడ్రైనేజీని శుభ్రపరుస్తూ రాష్ట్రంని ఆదర్శ రాష్ట్రంగా గుర్తింపు తెచ్చినటువంటి కార్మికుల పట్లహా రాష్ట్ర ప్రభుత్వా నిర్లక్ష్య వైఖరి తగదనిహావారికి గత 5 నెలలు నుండి ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే రిలీజ్ చేసి వారికి ఇవ్వాలని లేనియడలహా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ వర్కర్స్ ను ఐక్యపరిచి ఆందోళన నిర్వహిస్తుమని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో వర్షాకాలం సీజన్లో పారిశుద్ధ్యం లోపించకుండా గ్రామాలను శుభ్రపరుస్తూహా కృషి చేస్తున్నటువంటి కార్మికుల పట్ల నిర్లక్ష్య వహించడం సరైంది కాదని ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రివర్యులు స్పందించి గ్రామపంచాయతీ వర్కర్స్ కు పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.హాఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు మండల నాయకులు అమర్లపూడి అప్పారావుహాఊడపు కోటేశ్వరరావు, ప్రభాకరు, వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్,బాష ,జయ,హా పద్మహా హాతదితరులు పాల్గొన్నారు

# మధిర అభివృద్ధికి బాటలు

**వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీ.ఎం మల్లు భట్టి విక్రమార్క**











**మధిర, సూర్య మేజర్ న్యూస్:** మధిర ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఎన్నికల ముందు చెప్పినట్లుగా నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. నియోజకవర్గ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా అత్యధిక నిధులు ఒకే పర్యాయం మంజూరు చేయించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గం లో పని చేసే అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించటంతో పాటు అఖిలపక్ష నాయకుల నుంచి అభివృద్ధికి అవసరమైన సూచనలు అడిగి తెలుసుకుని ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ అధికారులు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఒకరికోకరు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వ అధికారులు జవాబుదారీ తనంతోపనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ వ్యవస్థల పై నమ్మకం కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు 24 గంటలూ అందుబాటులో ఉండాలని, ఏ సమయంలో అయిన డాక్టర్ ఉంటారని ప్రజల్లో నమ్మకం రావాలని అన్నారు.ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన వదిలించుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నియోజకవర్గ వాసులు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభించనుంది. గతంలో ఒకే దఫాలో నియోజకవర్గం లో 86 అనుసంధాన రహదారుల నిర్మాణానికి రూ.334 కోట్లు మంజూరు చేయిస్తూ భట్టివిక్రమార్క తనదైన మార్కు చూపారు. నిన్న జరిగిన సమీక్షలో మధిర మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనులు కొరకు 128 కోట్ల రూపాయలు ఒకేసారి మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ విషయంపై త్వరగా పట్టణ ప్రజల సలహాలను తీసుకొని టెండర్లు పిలిచి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. దీనికి సంబంధించిన విధివిధానాలను మున్సిపల్ అధికారులకు వివరించారు. మున్సిపాలిటీలో వాహనాలకు జిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని మున్సిపల్ సిబ్బందికి బయోమెట్రిక్ విధానాన్ని తూచా తప్పకుండా పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వివిధ శాఖల అధికారులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, టిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి అరగ శ్రీనివాసరావు, 9 10 వ వార్డుల కౌన్సిలర్లు మల్లాది వాసు,సవిత మున్సిపల్ చైర్ పర్సన్ లతాజయకర్ మరియు అన్ని వార్డుల కౌన్సిలర్లు వై వి అప్పారావు కట్టా గాంధీ మునుగోటి వెంకటేశ్వరరావు, పట్టణ ప్రముఖులు విద్యావంతులు తదితరులు పాల్గొన్నారు

## బైక్ ని తప్పించబోయి చెట్టును ఢీకొన్న కారు

### నలుగురికి గాయాలు



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): తన నిశ్చితార్థం కోసం కుటుంబ సభ్యులతో ఏపీ లోని పల్నాడు జిల్లా నుంచి శనివారం తెల్లవారుజామున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు కారులో బయలుదేరగా ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టడంతో వరుడు తోపాటు కారులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. తమ ముందు రోడ్డుపై వెళ్తున్న మోటార్ సైకిల్ ని తప్పించే క్రమంలో రోడ్డు పక్కనే గల ఓ చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వరుడుతో సహా అతని తల్లి, పిన్ని, బావమరిది, వదినలు తీవ్ర గాయాల పాలయ్యారు. మండల పరిధిలోని సీతానగరం గ్రామ సమీపంలో ఆదివారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు అతి కష్టం మీద కారులో నుంచి క్షతగాత్రులను బయటకు తీశారు. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం .. ఏపీ లోని పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం దాచేపల్లి గ్రామానికి చెందిన నవ వరుడు కంద్రాతి శశి కుమార్ అతని తల్లి కంద్రాతి పద్మావతి, పిన్ని కంద్రాతి భాగ్యలక్ష్మి, వదిన ఓరుగంటి అంజలి, బావమరిది ఓరుగంటి శంకర్ లతో కలిసి కారులో (నెంబర్ ఏపీ 39 యు ఎ 85 48 ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో తన నిశ్చితార్థం కోసం శనివారం తెల్లవారుజామున బయలుదేరారు. అదే సమయంలో మోటార్ సైకిల్ పై డీజిల్ క్యాన్ తో వెళుతున్న వాహనదారుడిని తప్పించబోయి రోడ్డు పక్కనే గల ఓ చెట్టును ఢీకొట్టాడు. దీంతో కారులో ఉన్న డ్రైవర్ తో సహా ఐదుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ ప్రమాదంలో వరుడు శశి కుమార్ కాలికి గాయాలయ్యాయని బంధువులు తెలిపారు. పద్మావతి, భాగ్యలక్ష్మి ,అంజలి శంకర్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదానికి గురైన కారు నుంచి క్షతగాత్రులు ఆర్తనాధాలను విన్న స్థానికులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గురైన వారందరిని బయటకు తీశారు. 108కి సమాచారం అందించారు. బోనకల్ 108 లో భాగ్యలక్ష్మిని, పద్మావతిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శశి కుమార్, అంజలి, శంకర్ లను వైరా 108 లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారు ప్రమాదం సమాచారంతో క్షతగాత్రుల బంధువులు దాచేపల్లి నుంచి ఖమ్మం చేరుకొని మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని స్థానిక పోలీసులు సందర్శించారు.

## పద్మమ్మ కు నివాళులు అర్పించిన మంత్రి పొంగులేటి

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్**..కూసుమంచి మండలం పోచారం గ్రామంలో మాజీ ఎంపీపీ రామసహాయం వెంకట్ రెడ్డి గారి తల్లి పద్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి వర్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు..



# జిల్లా లో ప్రసాంతంగా నిర్వహించిన గ్రూప్ -1 పరీక్ష

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**







**ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ 9:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలో గ్రూప్ -1 పరీక్ష నిర్వహిస్తున్న పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఆర్జెసి కళాశాల, క్రియేటివ్ హైస్కూల్, మౌంట్ ఫోర్ట్ హైస్కూల్, సెయింట్ జోసఫ్ హై స్కూల్, కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్, హార్వేస్ట్ హై స్కూల్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కళాశాలలను కలెక్టర్ సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షా సెంటర్ లో హాజరైన అభ్యర్థుల బయో మెట్రిక్ హాజరు వివరాలను అడిగి తెలుసుకొని, అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్షా రాసే విధంగా, సమయం తెలిసే విధంగా ప్రతి అరగంట సమయానికి బెల్, చివరి 30 నిమిషాలు ఉన్నప్పుడు అలారం బెల్ మోగే విధంగా చూడాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 52 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన గ్రూప్ -1 పరీక్షకు మొత్తం 18,403 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 13,855 మంది విద్యార్థులు హాజరు కాగా, 75.28 శాతం హాజరు నమోదు అయినట్లు, మిగిలిన 4,548 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. పరీక్ష ముగిసిన పరీక్ష అనంతరం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ పర్యవేక్షణలో హైదరాబాదు నుండి వచ్చిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జెఎన్టి ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ దుర్గా రావు, ప్రవీణ్ కుమార్, విజయ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ బాబు, ఎస్బిఐటి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి. రాజ్ కుమార్ అధికారులకు సంబంధిత పరీక్షా మెటీరియల్ ను అందించారు.



# ఉన్నతమైన న్యాయ వ్యవస్థ కోసం కృషి చేస్తున్న సంఘం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్



కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– భారత దేశం లోని న్యాయ వ్యవస్థ మరింత ఉన్నతంగా ఎదగడం కోసం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ కృషి చేస్తున్నదని, ఏ.ఐ.ఎల్.యు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ అన్నారు.ఈ నెల 23న తెలంగాణ హై కోర్టు వారు తలపెట్టిన జ్యూనియర్ సివిల్ జడ్జ్ నియామకాల కోసం నిర్వహిస్తున్న స్క్రీనింగ్ టెస్టులో ఉత్తీర్ణత సాధించటం కోసం ఈ రోజు కొత్తగూడెం బార్ అసోసియేషన్ హాలులో ఏ.ఐ.ఎల్.యు. ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ టెస్ట్ ను ప్రారంభిస్తూ మక్కడ్ ప్రసంగించారు.జిల్లా కోశాధికారి కిలారు పురుషోత్తం రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచి నాణ్యమైన న్యాయమూర్తులు సమాజానికి చాలా అవసరమని ఆయన అన్నారు.న్యాయవాదులకు ప్రతి ఏటా వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు.ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామ్యవాదం, న్యాయం లక్ష్యాలుగా ఏ.ఐ.ఎల్.యు. పని చేస్తున్నదని, వాటి సాధనలో భాగంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని ఆయన వివరించారు. రాష్ట్ర బాధ్యులు పి.కిషన్ రావు మాట్లాడుతూ ఏ ఐ.ఎల్.యు. కార్యక్రమాల్లో న్యాయవాదులందరూ పాల్గొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవలని కోరారు.మోడల్ టెస్టులో కొత్తగూడెంలో ప్రధమ స్థానంలో నిలిచిన కాటూరి బిందును వక్తలు అభినందించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ క్రీడా సాంస్కృతిక కార్యదర్శి దూదిపాల రవి కుమార్, మహిళా ప్రతినిధి నల్లమల ప్రతిభ, ఏ.ఐ.ఎల్.యు. బాధ్యులు కె.పుల్లయ్య, తెల్లబోయిన రమేష్, పసుపులేటి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏ.రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో లారీ దగ్ధం.



అశ్వాపురం, సూర్యా (మేజర్ న్యూస్)– తుమ్మలచెరువు గ్రామపంచాయతీ పరిధిలో కురవపల్లి గ్రామ సమీపంలో చెరువు నుండి రాత్రి సమయంలో లారీల ద్వారా ఇటుక బట్టిలకు మట్టిని తరలిస్తుండగా క్యాబిన్లో హఠాత్తుగా మంటలు రావడంతో లారీ ముందు భాగం పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదానికి గల కారణం క్యాబిన్లో వైర్లు లూజ్ కండక్ట్ ఉండటం వలన జరిగినట్లు స్థానికుల సమాచారం.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి.

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– గొందిగూడెం గ్రామానికి చెందిన సున్నం సీతారాములు శనివారం రైలు ఢీకొని బలమైన గాయాలయ్యాయి . వివరాల్లోకి వెళితే మణుగూరు నుండి కొత్తగూడెం వెళ్లే రైలు మార్గం గొందిగూడెం రైల్వే ట్రాక్ దాటుతుండగా అదే గ్రామానికి చెందిన సున్నం సీతారాములు రైలు ఢీకొనడంతో బలమైన గాయాలు తగలడంతో మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా హాస్పిటల్ కి తరలించారు . చికిత్స పొందుతూ సీతారాములు ఆదివారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.



## ఆదర్శ రైతు మృతి పార్టీకి తీరని లోటు-ఎమ్మెల్యే కూనంనేని



**-కునుసోత్ లక్క మరణించడం బాధాకరం**

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )– చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండాకు చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఆదర్శ రైతు కునుసోత్ లక్క గుండెపోటుతో మరణించడం జరిగింది. మరణవార్త తెలుసుకొని కొత్తగూడెం స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యాన్ని కల్పించారు. గతంలో సిపిఐ పార్టీకి లక్క చేసిన సేవలను కూనంనేని సాంబశివరావు కొనియాడారు. ఇలాంటి మంచి నాయకుడినీ కోల్పోయినందుకు బాధగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వాసిరెడ్డి మురళి , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి-ఆరుగురు అరెస్ట్..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండల పరిధిలో అక్రమంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై ఆదివారం పోలీసులు దాడి చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కొండాయిగూడెం గ్రామ శివారులోని మామిడి తోటలో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి శిబిరంపై దాడి చేశామని, పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 12300 రూ నగదు, ఐదు సెల్ ఫోన్లు, ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనపరచుకొని పోలీస్ స్టేషన్ కి తరలించామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరించిన, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని మండల ప్రజలను కోరారు. ఈ దాడులలో కానిస్టేబుల్లు జాన్ పాషా, సురేష్, భాస్కర్, ఉన్నారు.

## మోదీ ప్రమాణ స్వీకారానికి ముస్కుప్రయాణం



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్ )–భారత ప్రధాని గా మూడో సారి ప్రమాణ స్వీకారం చేస్తున్న నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారానికి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్, ఐకార్ మెంబర్ అశ్వాపురం మండలానికి చెందిన ముస్కు శ్రీనివాస్ రెడ్డి హాజరు కానున్నారు. ప్రమాణ స్వీకారానికి హాజరు కావాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ఆహ్వానం మేరకు ముస్కు శ్రీనివాస్ రెడ్డి మోది ప్రమాణ స్వీకారానికి హాజరు కానున్నారు. మోది ప్రమాణ స్వీకారానికి హాజరు కావడం తన అదృష్టమని ముస్కు శ్రీనివాస్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

## ఇంటర్నల్ ఉద్యోగులకు ఈనెల 18 ,19 న ప్రొఫెషనరీ డ్రైవింగ్ టెస్ట్

**–ట్రైనింగ్ కోసం లారీని ఏర్పాటు చేయాలనీ జీఎం ను కోరిన రజాక్**



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )– సింగరేణి కొత్తగూడెం ఏరియా జి.ఎం శాలెం రాజును ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆదివారం కలిశారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈపీ ఆపరేటర్ వేకెన్సీలు ఏర్పడడంతో యాజమాన్యం సర్క్యులర్ జారీ చేశారు .ఇంటర్నల్ ఉద్యోగులకు ఈనెల 18 , 19 న రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ నందు ప్రొఫెషనరీ డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించనున్నారు, కావున ఈ డ్రైవింగ్ టెస్ట్ కోసం ప్రతిసారి సింగరేణి సంస్థ ద్వారా లారీ ఏర్పాటు చేసి ట్రైనింగ్ ఇచ్చేవారని ,ఇప్పుడు కూడా అలాగే ఇవ్వాల్సిందిగా ఏరియా జి.ఎం శాలెం రాజును రజాక్ కోరారు . దీనికి జి ఎం సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు సమాచారమిచ్చి తగిన ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నట్లు తెలిపారు .

## ఆనందోత్సవాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)–మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ పాఠశాలలో 1995– 96 పదవ తరగతి బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సవాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఆత్మీయ పలకరింపులు ఆలింగణాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. సరిగ్గా 28 ఏళ్ల తర్వాత ఒకచోట చేరి నాటి జ్ఞాపకాలు నేమరీ వేసుకుంటూ ఆనందంగా గడిపారు. విద్యార్థి దశలో చిలిపి పనులు మరువలేనివని, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తు చేసుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులను స్వీకరించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకే చోట చేరడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నింపాయి. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు మోహన్ రావు, నారాయణరెడ్డి, రామయ్య, పురుషోత్తం , పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు ఆనంద్ కుమార్, పూర్వ విద్యార్థులు సీతయ్య, అవినాష్, ప్రదీప్, రాంబాబు, నాగరాజు, నర్సింహారెడ్డి, సుభాని, దుర్గ, సీతారత్నం, కుమారి, తదితరులు పాల్గొన్నారు.



# స్కై జిమ్ 5వ వార్షికోత్సవ సంబరాలు

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**
**-విజేతలకు బహుమతులు ప్రధాన ఉత్సవం చేసిన ఎస్పీ**
**-జిమ్ నిర్వాహకుడు గండూరి జయప్రకాష్**





చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )- మండల పరిధిలోని విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన స్కై జిమ్ వారి ఐదవ వార్షికోత్సవ సందర్భంగా వివిధ కేటగిరీలలో నిర్వహించిన పోటీలలో గెలిచిన విజేతలకు శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత మంచి స్కై జిమ్ నిర్వహిస్తున్న నిర్వాహకులు గండూరి జయప్రకాష్ అభినందించారు . జిమ్ము నిర్వహణ అంత తేలికైన విషయం కాదు ఎంతో కష్టంతో, వ్యయ ప్రయాసంతో కూడుకున్న వ్యవహారం. యువతకు మానసిక ఆరోగ్యంతో పాటు జీవితంలో ప్రతి మనిషి ఒక గంట పాటు వ్యాయామం తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని, ఆరోగ్యంతో పాటు శరీరం మంచి ఆకారం రూపుదిద్దుకుంటుందని, ప్రభుత్వ నిర్వహించే వివిధ ఉద్యోగాలలో స్పోర్ట్స్ కోట ద్వారా రిజర్వేషన్ కు దోహదపడతాయని అన్నారు.. ఇలాంటి జిమ్ ను నిర్వహిస్తున్న నిర్వాహకులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు . ముందు ముందు రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలని కోరారు . ఈ కార్యక్రమంలో వారు గుగులోత్ తులసి,బంజారా రైటర్ పోయెట్రీ తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు



పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసిన శ్రీ కనకదుర్గ దేవస్ధానము (పెద్దమ్మగుడి)లో ఆదివారం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్దమ్మతల్లిని దర్శించుకునేందుకు జాతరలా వచ్చారు . తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు . అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి జి. సుదర్శన్ ఆదేశముల మేరకు సిబ్బంది పర్యవేక్షించారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో ఆదివారం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఈదూరి దేవి బాలకిరణ్ శర్మ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి వరుసగా మూడోవసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నరేంద్ర మోడీ కి శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధిని ఓర్వలేక వివిధ పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా మోడీ హ్యాట్రిక్ విజయాన్ని ఎవరు ఆపలేకపోయారని, భారతదేశ ప్రజలకు ఏమి కావాలో మోడీజీకి తెలుసని అందుకే ఆయన పక్షాన దేశ ప్రజలందరూ నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జాటంగి కృష్ణ, తుమ్మల నాగేశ్వరావు, దూదిమెట్ల శ్రీకాంత్, విజయ్, తదితరులు ఉన్నారు.

## దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా, రాగమయి దయానంద్ దంపతులు

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 9 :**



మండల పరిధి కిష్టయ్య బంజర గ్రామపంచాయతీ లో గల విశ్వబ్రహ్మణ కాలనీలో ప్రస్తుతం వస్తున్నటువంటి మిషన్ భగీరథ నీళ్లు ఆ పంచాయితీలో గల గ్రామాలకు సమయానికి అందక కిష్టయ్య బంజరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు ఇట్టి విషయాన్ని సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయిదయానంద్ విజయ కుమార్ ల దృష్టికి తీసుకువెళ్ళగా హుటా హుటిన వారు స్పందించి గ్రామ పంచాయతీకి రూ,మూడు లక్షల నిధులు గల బోరు బావిని మంజూరు చేయించి కిష్టయ్య బంజరు గ్రామ పంచాయతీ లో గల గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చి , ఆయా గ్రామాల ప్రజల గుండెల్లో మంచి ముద్ర వేసుకున్నారని ఆ గ్రామ పంచాయితీ ప్రజలు వారి దంపతులకు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో కిష్టయ్య బంజరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు, జంగం నరసింహారావు , మట్టా రామకృష్ణ , శ్రీరాములు , పురుషోత్తమాచారి , కంభంపాటి పుల్లాచారి, జంగం నరేష్ ,జనార్దన్చారి పోలోజ్ సత్యం ,బ్యాటరీ శీను, నరసింహచారి ,ముచ్చర్ల శ్రీను, తిరుమలాచారి , గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సత్తా చూపించాలి

**బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సత్తా ను చూపించాలని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శాసనసభ, పార్లమెంట్,ఎమ్మెల్సీ ఎన్నికలలో కార్యకర్తలు తీవ్రంగా కృషి చేశారని అన్నారు.ఇక రానున్న పంచాయతీ,ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో గ్రామాలలో పార్టీ పట్టు సాధించాలని అన్నారు. గ్రామాలలో పర్యటించి ప్రజలు ఎదుర్కుంటున్న పలు సమస్యల ను తెలుసుకోవాలని అన్నారు. అన్ని పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే స్థాయి కి నాయకులు, కార్యకర్తలు ఎదగాలని అన్నారు.కాంగ్రెస్ అమలు చేయని హామీల గురించి ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు.స్థానిక సమస్యల పై పోరాటాలు నిర్వహించాలని సూచించారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా సిద్ధంగాఉండాలని అన్నారు.అన్ని స్థానాలలో బీజేపీ జెండా ను ఎగరవేసేందుకు కార్యకర్తలు సైనికుల పనిచేయాలని సూచించారు.మోడీని మూడోసారి ప్రధానమంత్రి అయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ అవకతవకలపై విచారణ చేయాలి

**యువత భవిష్యత్తు తో కేంద్రం ఆటలు**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి జూన్ 9)ప్రతిష్టాత్మక నీట్ పరీక్షలలో అవకతవకలపై కేంద్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించాలని యువజన కాంగ్రెస్,ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు గుగులోత్ హర్షానాయక్, నునావత్ సాయికిరణ్‌లు డిమాండ్ చేశారు.ఆదివారం కారేపల్లిలో జరిగిన యువజన సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)%-%2024 ఫలితాల్లో ఒకే కేంద్రంలో పరీక్ష రాసిన ఆరుగురు విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నయన్నారు. తొలుత నీట్ ప్రశ్నాపత్రం లీకైందని దానిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోగా ఇప్పుడు ఫలితాల్లోనూ అవకతవకలు జరిగినట్లు ఫలితాల తీరుతోఅర్థం అవుతుందన్నారు. యువత భవిష్యత్తుతో ఆటలాడుతున్నదని నీట్‌తో సహా ఆరోపణలు వచ్చిన అన్ని పరీక్షలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు రాజేష్ నాయక్, రాజ్ కుమార్, రఘు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్లు పంపిణీ

ఖమ్మం, సూర్య(మేజర్ న్యూస్):35 డివిజన్ కార్పొరేటర్ వెల్లంపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో మోతీ నగర్ లో మహిళల ఉపాధి కోసం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుట్టుమిషన్ల దాత సాయి గణేష్ ట్రేడర్స్ ప్రొప్రైటర్ కేశ నరసింహారావు జన శిక్షణ సంస్థ డైరెక్టర్ రాధాకృష్ణ ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాస్ రావు, సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, కార్యదర్శి వర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బండారు యాకయ్య ,సానిక డివిజన్ నాయకులు సిద్దిల రాజు తమ్మినేని రంగారావు ఎస్కే అమీనా వెల్లంపల్లి పద్మ, తదితరులు పాల్గొన్నారు



## ప్రయోగాత్మకమైన ఆలోచనలకు నేటి యువత నాంది పలకాలి

**-కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )-కొత్తగూడెం శారద విద్యాలయం లో ఆదివారం ఏర్పాటుచేసిన ఫుడ్ ఫెస్టివల్ లో కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు , సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఆలోచనలతో నేటి యువత ఇలాంటి ప్రయోగాత్మకమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందని, ఇవే కాకుండా స్పోర్ట్స్ కల్చరల్ తో పాటు అనేక విషయ పరిజ్ఞానంతో కూడిన ఫెస్ట్ లను ఏర్పాటు చేస్తూ మరింత ముందుకు నడవాలన్నారు . ఈ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్న ఆర్గనైజర్స్ కాసుల చరణ్, కీర్తి, అల్లి సన్నీ, అక్షిత్, కాసుల సాయిచరణ్ ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు మునిగడప పద్మ వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, నాయకులు బత్తుల సురేష్, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

